

# ప్రిన్సిపాల్ దిగ్రేట్

పోతేప్ప నరసింహం
పి.వి. రమణారావు

సెలవలయిన తరువాత ఆ ఊరి కాలేజీ తెరిచారు. కాలేజీకి వచ్చిన క్రొత్త ప్రిన్సిపాల్ శేషగిరి, హిట్లర్ వలె చండ శాసనుడని తెలియగానే, విద్యార్థులలో ఒక సంచలనం రేగింది. తమ ఇష్టానుసారంగా ప్రవర్తించిన విద్యార్థులు, రోడ్ రోమియోలు, లెక్చరర్లు కూడా శేషగిరి ప్రవర్తనని జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. ఒడుపుచూసి దెబ్బ తియ్యాలని, అనుభవం కల విద్యార్థులు పథకాలు వేస్తున్నారు.

వారం రోజులపాటు, ఏ విధమైన గొడవా లేకపోవడంతో, అధ్యాపకులందరూ ఓ విధమైన సంతృప్తిని పొందారు.

రెండవ సంవత్సరం బి. ఏ. చదువుతున్న జగన్నాథానికీ, అతని అనుచరులకీ పౌరుషం వచ్చి ఒక చిన్న గొడవ లేవదీశారు. ఆడపిల్లల వెయిటింగ్ రూమ్ దగ్గిర మూకగా చేరి, ప్రతి అమ్మాయినీ పేరుపెట్టి (అసలు పేరు కాదు నిక్ నేమ్‌లు) పిలవసాగారు. శేషగిరి మేడ దిగివచ్చి గోలచేస్తున్న విద్యార్థుల్ని నిశితంగా పరిశీలించి మళ్ళీ తన ఆఫీసు గదికి వెళ్ళిపోయాడు. తమనేమీ మందలించక పోవడంతో జగన్నాథానికీ, అతని అనుచరులకీ ఎక్కడలేని ధైర్యం వచ్చింది. ఒక్కసారిగా విజృంభించి "క్రొత్త ప్రిన్సిపాల్‌కి దమ్ముల్లేవు." అనుకుంటూ, సినిమా పాటలు పాడుకుంటూ వెళ్ళిపోయారు.

ఆడపిల్లల తరఫున, ధైర్యం కలసగోజ శేషగిరిని సమీపించి విద్యార్థులపై ఫిర్యాదు చేసింది. "నిక్‌నేమ్‌లతో ఎవరన్నా మిమ్మల్ని పిలిస్తే సంతోషం మీకు! ఎందుకు ఊరుకొంటారు మీరు? నేనేం చెయ్యగలను? మీరూ మీకు తోచిన పేర్లుపెట్టి విద్యార్థుల్ని కలత పరచండి." అన్నాడు శేషగిరి. ఆ మాటలతో విద్యార్థినులంతా నీరుకారి పోయారు.

అదే రోజు మొదటి గంట పూర్తి

కాక మునుపే శేషగిరి పంపిన సర్క్యులర్ అన్ని క్లాసుల్లోనూ చదవబడింది. ఆ సర్క్యులర్‌లో రెండే వాక్యాలున్నాయి. "ఈ రోజు వెయిటింగ్ రూం దగ్గర జరిగిన గొడవ మరోసారి జరగడానికి వీలులేదు. నాకు ఒక్కసారే వార్నింగ్ యివ్వడం అలవాటు."

హీరోలందరికీ నమ్మకం కుదరలేదు. ఒక సర్క్యులర్ వచ్చినంత మాత్రాన, ఋషులవలె పూరుకొంటామా? అనుకొన్నారు.

ఈలోగా మొదటి సంవత్సరం బి.ఎస్. సిలో చేరిన శేషగిరి కొడుకు రామారావు ఒక పెద్ద అలజడి రేపాడు.

తెలుగు లెక్చరరు సుదర్శనశాస్త్రికి- అరసున్నలు వాడటం తెలిసినవాడే తెలుగు వచ్చినవాడు అని నమ్మకం. కంపోజిషన్ పుస్తకాలు ఇస్తూ "ఏమోయ్ రామారావు! దేవతా చెట్టు, దేవతా గుర్రం— ఇవేం పదాలు! ఇలాంటి దుష్ట సమాసాలు వ్రాసి భాషను ఖూనీచేసే బదులు, శుభ్రంగా చదువు మానేసి, ఇంట్లో కూర్చోకూడదూ?" అనడంతో క్లాసంతా గొల్లుమంది. ఎప్పుడూ కుర్రవాళ్ళచేత మాటలుపడి, ఎలాగో పాఠాలు చెపుతోవస్తున్న శాస్త్రి విజృంభించడం ఆశ్చర్యమే! రామారావు మొహం ఎర్రబడింది.

"హేమాహేమీల్లాంటి కవులు రక్తకన్నీరు, జగత్ జంత్రీలు, పాల మనసులు వంటి పేర్లు వుపయోగిస్తూ వుంటే, నేను వ్రాసిన పదాలలో తప్పేముంది?" అన్నాడు.

"ఆ సినిమాల వాళ్ళా కవులేనా?" అన్నాడు శాస్త్రి హేళనగా.

"లేకపోతే నెత్తిమీద పిలకున్న మీలాంటి తెలుగు పండితులే కవులని మీ వుద్దేశ్యమా?"

కుర్రవాళ్ళందరూ వుత్సాహంతో బల్లలు బాదేశారు.

"అధికప్రసంగం యిది. మరీ అంత పొగరుకూడదు." అన్నాడు శాస్త్రి.

"నేను రాసిన పదాలు తప్పయితే, మార్కులివ్వకండి! మిగిలిన వాళ్ళందరికీ నా తెలుగు పాండిత్యాన్ని తెలియబరచడం దేనికి? నన్ను అవమానపరిచే హక్కు మీకులేదు. అందుకే జోక్ చేశాను నేను." అన్నాడు రామారావు.

"ఒకడు చేసిన తప్పులు అందరికీ తెలియబరచకపోతే మిగిలిన వాళ్ళూ ఇలాంటి తప్పులే చెయ్యవచ్చు. ఇందులో అవమానమేముంది?" అన్నాడు శాస్త్రి.

"సరే ఒప్పుకున్నాను. చదువుమానేసి ఇంట్లో కూర్చోమని మీరు సలహా ఇవ్వనక్కర్లేదు." అన్నాడు రామారావు.

"పెద్దల్ని ఎదిరించడంతప్పుకాదూ?"

"క్షమించాలి! మీ నెత్తిమీద పిలకున్న సంగతి మరిచాను."

కుర్రవాళ్ళు మళ్ళీ బల్లలు బాదేశారు.

"ప్రిన్సిపాల్ కొడుకునని అహంభావమా?" అని సణుగుతో క్లాసు రూంలోంచి వాకౌట్ చేసాడు తెలుగు లెక్చరర్.

ఇప్పుడు కాలేజీలో రామారావు హీరో.

మర్నాడు ఉదయం రామారావుని కాలేజీనుంచి డిస్మిస్ చేస్తున్నట్టుగా, ఒక నోటీస్ రావడంతో, విద్యార్థులే కాక, ఆ వూరి పుర, సుర ప్రముఖు లందరూ ఆశ్చర్యపోయారు. స్వంత కొడుకుని శిక్షించిన శేషగిరి నిజంగా చండశాసనుడే అనుకొన్నారు.

శేషగిరి ప్రిన్సిపాల్‌గా వున్న ఆ నాలుగేళ్ళూ ఒక్క గొడవా, జరుగ లేదు.

అయితే, మొదటి సంవత్సరం బి. ఎస్. సిలో చేరిన నాటికే, రామా రావుకి మణిపూర్‌లో యింజినీరింగ్ కోర్సులో సీటు వచ్చిందనీ, ఆ రోజు జరిగిన గొడవ శేషగిరి, శాస్త్రి, రామా రావు కలిసి ఆడిన నాటకమని ఆ వూరి ప్రముఖుల కెవరికీ తెలీదు— ఒక్క ఆఫీసు సూపరింటెండెంట్ కోదండరామయ్యకీ, ఎక్కడో వున్న ఈశ్వరుడికీ తప్ప. ★


# ఆల్ ఇండియా పాప్యులారిటీ పోటీ

## ప్రవేశ రుసుములేదు! మీరు తప్పక బహుమతిని పొందగలరు!

**సహాయము కొరకు నమూనా**

మొత్తం : 18

| | | |
|---|---|---|
| 5 | 4 | 9 |
| 10 | 6 | 2 |
| 3 | 8 | 7 |

మొదటి బహుమతి: రాజ్ దూత్ మోటారుసైకిలు లేక టెలివిజన్ సెట్; రెండవ బహుమతి: ఒక టేప్ రికార్డర్ లేక ఆటోమాటిక్ కెమేరా; మూడవ బహుమతి: (100) రు. 290/- విలువగల టోయో జపాన్ మోడల్ 3 బాండ్ల ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ సగం ధరకే! నాల్గవ బహుమతి. మా ఆఫీసుకి చేరిన మొట్టమొదటి ఎంట్రీకి ఒక టేబిల్ ఫాన్.

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది.

3 (మూడు) నుండి 11 (పదకొండు) వరకు గల అంకెలను ఖాళీ గదులలో నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటుకూడినా 21 (ఇరవై ఒకటి) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పూరించవలెను. ఎంట్రీలు పంపుటకు సాదా కాగితము ఉపయోగించవలెను. బహుమతి గెలిచినవారు పోస్టేజి, పాకింగ్, లైసెన్సు ఫీజులు చెల్లించవలెను. ఎంట్రీలు హిందీలోగాని, ఇంగ్లీషులోగాని పంప వలెను. ఫలితముల కొరకు 45 పైసల స్టాంపులు పంపవలెను.

ముగింపు తేది· 29-12-74 ఫలితముల తేది: 31-12-74

**Director, KODEK PHILIFS (MJM-21)**
**P. O. Box No. 1686, Delhi-6.**